


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి




అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే

# మేడిపల్లి సత్యం శంకుస్థాపన

- అభివృద్ధి నిరంతర ప్రక్రియ
- పల్లెల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర ప్రతినిధి నవంబర్ 17:(ప్రజా జ్యోతి)

గంగాధర మండలంలో రూ. 1.15 కోట్లతో అభివృద్ధి పనులను సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేసి ప్రారంభించారు.మండలంలోని గట్టుభూత్కూర్లో రూ. 20 లక్షలు, గంగాధరలో రూ. 20 లక్షలతో నిర్మిస్తున్న ఆరోగ్య ఉప కేంద్రాల భవన నిర్మాణానికి, వెంకంపల్లి లో రూ. 20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి, రూ. 5 లక్షలతో ప్రెస్ క్లబ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గంగాధరలో రూ. 44 లక్షలతో , మధురానగర్ లో రూ. 11 లక్షలుతో నిర్మించిన సీసీ రోడ్లను, రూ. 11 లక్షలతో మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్ మరమ్మత్తు పనులను, మండల కేంద్రంలో రూ. 5 లక్షలతో నిర్మించిన సబ్ డివిజన్ కాంపౌండ్ వాల్, రూ. 5 లక్షలతో నిర్మించిన బతుకమ్మ ఘాట్,రూ. 5 లక్షలతో అంబేద్కర్ సంఘ భవనంలో వేసిన సీసీ ప్లాట్ ఫామ్ ను ఎమ్మెల్యే సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోని పల్లెల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.


మిగతా 7లో...




జోరుగా ధాన్యం

# కొనుగోళ్లు..

- ఇప్పటికే 1.05 మెట్రిక్ టన్నుల కొనుగోలు
- కొనుగోలు చేసిన ధాన్యం విలువ రూ. 213.85 కోట్లు
- రైతులకు చెల్లించింది రూ. 138.5 కోట్లు
- అందుబాటులో లేని టార్పాలిన్లు

**కరీంనగర్**

ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోళ్లు ముమ్మరమయ్యాయి. మొంథా తుఫానుతో పొలాల్లో నీరు చేరి వరి కోతలు ఆలస్యమయ్యాయి. పొలాల్లో బురద ఇప్పటికీ ఎండకపోయినా రైతులు ట్రాక్ హార్వెస్టర్ల ద్వారా పొలాలు కోపిస్తున్నారు. దీంతో కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం ఎక్కువగా వస్తున్నది. జిల్లాలో ఏర్పాటు చేసిన 325 కేంద్రాల్లో ఏడుకేంద్రాలు మినహా అన్నిప్రాంతాల్లో కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే 16,783 మంది రైతులకు చెందిన 1,05,149 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఈ ధాన్యం విలువ 251.2 కోట్ల రూపాయలు. ఇప్పటికే 138.5 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశారు. ఇంకా 112.7 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించాల్సి ఉన్నది. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని మిల్లులకు వెంటనే తరలిస్తున్నారు. మిల్లర్ల నుంచి ధాన్యం తమకు చేరినట్లు ధ్రువీకరించిడంలో కొంత జాప్యం జరుగుతుండడంతో సివిల్ సప్లయిస్ శాఖ నుంచి రైతుల ఖాతాల్లో డబ్బు వెంట వెంటనే జమ కావడం లేదని తెలుస్తున్నది. కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ?ధాన్యం వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంలో కూడా కొంత ఆలస్యం జరుగుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో

# జోరుగా అభివృద్ధి పనులు


మిగతా 9లో...


- భక్తులకు తీవ్ర ఇబ్బందులు - అనుబంధ భీమేశ్వరాలయంలో దర్శనానికి బారులు తీరిన భక్తులు
- అధికారుల నిర్లక్ష్యంపై భక్తుల ఆగ్రహం - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతోనే భక్తుల బాధలు దూరం



వేములవాడ,నవంబర్ 17 (ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా, దక్షిణ కాశీగా పేరు గాంచిన, ప్రముఖ ప్రసిద్ధ శైవక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్న నేపథ్యంలో అనుబంధ దేవాలయమైన భీమేశ్వరాలయం వద్ద భక్తుల రద్దీ తీవ్రంగా పెరిగింది.

# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ - మొత్తం 149 దరఖాస్తుల రాక



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 17 (ప్రజా జ్యోతి ) ప్రజావాణికి వచ్చే అర్జీలు సకాలంలో పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి ఇంచార్జి కలెక్టర్ సోమవారం దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 149 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ 43, హౌసింగ్ శాఖకు 35, డీఆర్డీఏకు 12, ఎస్డీసీకి 11, విద్య శాఖ, సంక్షేమ అధికారికి 7చొప్పున, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, జిల్లా వైద్యాధికారి, ఉపాధి కల్పన కార్యాలయం, జిల్లా పంచాయతీ అధికారి, నీటి పారుదల శాఖకు నాలుగు చొప్పున, జిల్లా వ్యవసాయ అధికారి కి 3, లీడ్ బ్యాంక్ మేనేజర్, సెస్ కార్యాలయానికి రెండు చొప్పున, డీసీఎస్ఓ, మైనింగ్ శాఖ, మైనార్టీ సంక్షేమ అధికారి, ఈఈ పీఆర్, ఆర్ టీ సీ సిరిసిల్ల, ఎంపీడీఓ కోనరావుపేట, ఎస్పీ కార్యాలయానికి ఒకటి చొప్పున వచ్చాయి.అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. నూతన వైద్యశాలలు, అంగన్వాడిలు, పాఠశాలల భవనాలకు మిషన్ భగీరథ నీటి, విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని, ఆధార్ కార్డ్ తీసుకునేందుకు ఇబ్బంది పడుతున్న విద్యాలయాల విద్యార్థులకు త్వరితగతిన బర్త్ సర్టిఫికెట్ జారీ చేయాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# హలో మాల చలో ఢిల్లీ

## రాజ్యాంగ హక్కుల సాధన దళితుల ఐక్యత సభ విజయవంతం చేద్దాం.

### జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజన్న సిరిసిల్లా జిల్లా ఇంచార్జ్, మేడి అంజయ్య



కోనరావుపేట: నవంబర్.17(ప్రజా జ్యోతి) రాజ్యాంగ హక్కుల సాధన కోసం నవంబర్ 26 న హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని జాతీయ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు నీరటిశ్రీనివాస్ అన్నారు.మాలల ఐక్యవేదిక అధ్యక్షులు తుంగ శివరాజ్ ఉపాధ్యక్షులు, జక్కుల. యాదగిరి సోమవారం కోనరావుపేట మండల అధ్యక్షులు, మందాల శ్రీనివాస్, ఆధ్వర్యంలో మండల, కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో హలో మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26 న మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ ,రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షించాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని పేర్కొన్నారు. అలాగే దేశంలో ఎస్సీ, ఎస్టీల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సిఆర్పి సెక్షన్ ద్వారా నిందితులను అరెస్టు చేసే అవకాశం లేకుండా పోతుందని, వెంటనే 41 సిఆర్పి సెక్షన్ రద్దు చేయాలన్నారు.ఇలాంటి 12 అంశాలతో కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,మంగ.కిరణ్, ఉపాధ్యక్షులు,కిషోర్ మూలే కోనరావుపేట మండల ఉపాధ్యక్షులు ఎడ్ల.సుధాకర్, మాదాసు భూమయ్య కార్యదర్శి కురేరు బాబు, ప్రధాన కార్యదర్శి, నక్క పర్శరాములు, కోశాధికారి ఎరవెల్లి ప్రసాద్, గౌరవ సలహాదారు, కులేరు చంద్రయ్య చందుర్తి మండల అధ్యక్షులు ఆశీనిపర్తి యేసుకుమార్,భూడిద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ముస్తాబాద్‌లో జేఏసీ ఎన్నికలు నియమాకాలు

## జేఏసీ చైర్మన్గా కొండ యాదగిరి గౌడ్ -42 శాతం రిజర్వేషన్ తో ముందుకు వెళ్దాం



ముస్తాబాద్, నవంబర్ 17( ప్రజా జ్యోతి ): ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీసీ జేఏసీ ఎన్నిక కోసం సమావేశం ఏఎంఆర్ గార్డెన్స్ లో జేఏసీ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా మండలంలోని 22 గ్రామాల అన్ని సామాజిక వర్గాల నుంచి సభ్యులు హాజరు కావడం జరిగింది జేఏసీ నాయకులు సభ్యులు తెలిపారు, 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించేందుకు సమావేశంలో చర్చించడం జరిగిందని అన్నారు, జేఏసీ ఎన్నికల్లో చైర్మన్గా కొండ యాదగిరి గౌడ్, కన్వీనర్ గా తోట ధర్మేందర్, ప్రధాన కార్యదర్శిగా చిగురు వెంకన్న, జింక పవన్, తాడేపు కొమురయ్య, ఉపాధ్యక్షులుగా శీల ప్రశాంత్, జిల్లెళ్ళ మల్లేశం, బాద నరేష్, బోయిని గంగాధర్ కదిరే సత్తయ్య, కార్యదర్శులుగా చిట్నేని సరిత, గాడిచర్ల రామచంద్రం, గీస భిక్షపతి తుపాకుల శ్రీనివాస్, కోడే శ్రీనివాస్ రాగం కుమార్ మోతే బాల్ రాజు , పెంజర్ల బాలేశ్ళు, పూస బాలయ్య, కోశాధికారిగా సుద్దాల దేవయ్య, ఎన్నికయ్యారు.

## తెరులుమద్ది సబ్‌సెంటర్‌లో మూత్రశాలలు ఉన్నా నీటి లేమితో ఇబ్బందులు



ముస్తాబాద్, నవంబర్ 17( ప్రజా జ్యోతి ): ముస్తాబాద్ మండలం తెరులుమద్ది సబ్‌సెంటర్‌లో మూత్రశాలలు ఉన్నప్పటికీ, నీటి సౌకర్యం లేకపోవడంతో ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అలాగే పేషెంట్లు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రధానంగా మహిళలు, గర్భిణీలు చికిత్స కోసం వచ్చే సమయంలో మరింత ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది.సబ్‌సెంటర్‌కు అవసరమైన నిర్మాణ వసతులు ఉన్నప్పటికీ, తాగునీటి కనెక్షన్ లేకపోవడంతో మూత్రశాలలు వాడుకోలేని స్థితిలో ఉన్నాయి. ఈ సమస్యను పలుమార్లు పై అధికారులకు తెలియజేసినప్పటికీ ఇప్పటివరకు పరిష్కారం లభించకపోవడం సిబ్బందిలో అసంతృప్తిని కలిగిస్తోంది.సమస్యను తక్షణం పరిష్కరించి తగిన నీటి సౌకర్యం కల్పించాలని ఆరోగ్య సిబ్బంది, గ్రామస్థులు కోరుతున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కేటీఆర్



ముస్తాబాద్,నవంబర్ 17 ( ప్రజా జ్యోతి ): పోతుగల్ సహకార సంఘం వైస్ చైర్మన్ మెరుగు రాజేశం గౌడ్ కుమారుడు వివేక్ గౌడ్ %-% అఖిల నూతన వధూవరులను తెలంగాణ భవనం వద్ద బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) స్వయంగా ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ దంపతులకు సుఖసంతోషాలతో సజీవన సాంప్రదాయం కొనసాగాలని ఆశీర్వదించారు.కార్యక్రమంలో మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ముస్తాబాద్ మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు

## మంత్రిని కలిసిన ఏఎంసీ చైర్మన్ లు



చొప్పదండి, నవంబర్ 17(ప్రజా జ్యోతి): తెలంగాణ మార్కెట్ కమిటీ చైర్మన్ ల ఫోరం సభ్యులు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావును సోమవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో కలిసి తమ సమస్యలను విన్నవించారు.మంత్రి తమ సమస్యలపై సానుకూలంగా స్పందించారని తెలిపారు . ఈ అవకాశాన్ని కల్పించిన మేడిపల్లి సత్యంకు ,సానుకూలంగా స్పందించిన మంత్రి నాగేశ్వరావుకి ఫోరం సలహాదారు చొప్పదండి ఏ ఎం సి చైర్మన్ కొత్తూరి మహేష్, బొమ్మరవేణి తిరుమల తిరుపతి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## శ్రీ విద్యారణ్య భారతీ స్వామి వారి చే కార్తీక దీపోత్సవం2025



**ఎల్లారెడ్డిపేట నవంబర్ 17( ప్రజా జ్యోతి)**
ఎల్లారెడ్డిపేట మండలంలోని గ్రామంలోని జక్కుల చెరువు వద్ద స్వస్తిశ్రీ విశ్వవసు నామ సంవత్సర కార్తీక బహుళ అమావాస్య పర్వదినమైన గురువారం, 20 నవంబర్ 2025న సాయంత్రం ఐదు గంటలకు రాచర్ల బొప్పాపూర్ గొల్లపల్లి జక్కుల చెరువు వద్ద శ్రీ కార్తీక దీపోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుచున్నది. ఈకార్యక్రమంలో హంపీ పీఠాధీశులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతీ స్వాముల వారు స్వయంగా విచ్చేసి భక్తులకు దివ్యానుగ్రహ సందేశంఅందించనున్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన, దీపాలంకరణ వంటి విశిష్ట కార్యక్రమాలు బ్రహ్మశ్రీ రాచర్ల రఘురామ శర్మ రాచర్ల విశ్వనాథ శర్మ ఆధ్వర్యంలోశాస్త్రోక్తంగా నిర్వహించబడును.ఈ మహోత్సవంలో భక్తజనులు సకుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి కృపా కటాక్షాలను పొందవలసిందిగా మనఃపూర్వక ఆహ్వానం.హిందూ ఉత్సవ సమితి, ఎల్లారెడ్డిపేట మండలం.శ్రీ గీతా మందిరం, రాచర్ల గొల్లపల్లిబొప్పాపూర్ భక్త మండలి

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**కరీంనగర్ టౌన్, నవంబర్ 16( ప్రజాజ్యోతి)**
నగరంలోని కట్టరాంపూర్ లో చాలాకాలంగా పెండింగులో ఉన్న డ్రైనేజీ సమస్యను సుడా నిధులు పది లక్షలు మంజూరు చేసి సమస్యను పరిష్కరిస్తున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. పనులకు శంకుస్థాపన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నామని మున్సిపల్ సాధారణ నిధులతో పాటు సుడా నిధులతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని నగర సుందరీకరణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని అన్నారు.స్థానికుల కోరిక మేరకు కార్తికేయ నగర్ నుండి అపూర్వ ఎన్క్లేవ్ మీదుగా కట్టరాంపూర్ మెయిన్ రోడ్డు వరకు డ్రైనేజీ మరియు రోడ్డు నిర్మాణం చేపడుతామని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పోరేటర్ ఆకుల నర్మద నర్సయ్య,నెల్లి నరేష్,దన్న సింగ్,బత్తిని చంద్రయ్య,గంగుల దిలీప్,విఠల్ రెడ్డి,సూర్య నారాయణ,సత్యంరావు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### అదనపు కలెక్టర్ డి.వేణు -ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ( ప్రజా జ్యోతి), నవంబర్ 17:**
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన కొట్టే నిర్మల గ్రామ శివారు సర్వే నెంబర్ 568-ఏ , బి లో ఉన్న మూడు ఎకరాల 4 గుంటల భూమి 1993 లో కొనుగోలు చేసి, 2017-18 సంవత్సరానికి సాధా బైనామా కింద పట్టా చేసుకున్నామని, తమకు రైతు బంధు, పీఎం కిసాన్ సమాన్ నిధి అమలు అవుతుందని, అసలు పట్టాదారు తమ భూమిపై కేసు వేశారని మోఖా పరిశీలించి సర్టిఫికెట్ జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ విచారించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామానికి చెందిన శెట్టి నరసయ్య అప్పన్నపేట రెవెన్యూ శివారు సర్వే నెంబర్ 209 లో ఉన్న భూమి తన మనుమరాళ్ళు శెట్టి ప్రవళిక, శెట్టి సుస్మిత కు గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేశానని, తమ వృద్ధాప్యంలో ఎటువంటి సహాయం చేయడం లేదని, వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం ప్రకారం చట్టరీత్య చర్యలు తీసుకొని తన పట్టా భూమి తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డీఓ పెద్దపల్లి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణం చందపల్లి కు చెందిన అనూష ఇంటర్మీడియట్ పూర్తి చేశానని చందపల్లిలోని అంగన్వాడీ టీచర్ పోస్టు ఖాళీగా ఉన్నందున అది తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారిక రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మండలం గుర్రంపల్లి గ్రామానికి చెందిన సంధ్య తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిందని, బేస్మెంట్ వరకు పనులు పూర్తి చేశామని, బిల్లులు పడటం లేదని, ఇంటి నిర్మాణానికి సంబంధించిన బిల్లును త్వరితగతిన విడుదల చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## నవంబర్ 25 లోపు చేప పిల్లల సరఫరాకు ఆసక్తి గలవారు దరఖాస్తు సమర్పించాలి

### జిల్లా మత్స్యశాఖ అధికారి పి నరేష్ కుమార్ నాయుడు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), నవంబర్ 17:**
నవంబర్ 25 లోపు చేప పిల్లల సరఫరాకు ఆసక్తి గలవారు దరఖాస్తు సమర్పించాలని జిల్లా మత్స్యశాఖ అధికారి పి నరేష్ కుమార్ నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.2025-26 సంవత్సరానికి చేప పిల్లల పంపిణీ కొరకు ఆసక్తి గల చేప పిల్లల సరఫరాదారులు పెద్దపల్లి జిల్లా టెండర్లలో పాల్గొనుటకు ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము లాగే ఈ సంవత్సరానికి కూడా చేపపిల్లల సరఫరా నిమిత్తము ఈ-ప్రొక్యూర్మెంట్ ప్లాట్ ఫాం, తెలంగాణ ద్వారా బిడ్డు ఆహ్వానించడం జరిగిందని అన్నారు. నవంబర్ 18 నుండి బీడ్ డాక్యుమెంట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చుని, నవంబర్ 19న ప్రీ బీడకు సంబంధించిన మీటింగ్ అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు పెద్దపల్లి గారి చాంబర్ లో జరుగుతుందని, నవంబర్ 21 ఉదయం 10:30 గంటల నుంచి నవంబర్ 25 మధ్యాహ్నం మూడు గంటల వరకు బిడ్ దాఖలు చేయవచ్చని ఆ ప్రకటనలో తెలిపారు

## నవంబర్ 25 లోపు చేప పిల్లల సరఫరాకు ఆసక్తి గలవారు దరఖాస్తు సమర్పించాలి

### జిల్లా మత్స్యశాఖ అధికారి పి నరేష్ కుమార్ నాయుడు




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), నవంబర్ 17:**
నవంబర్ 25 లోపు చేప పిల్లల సరఫరాకు ఆసక్తి గలవారు దరఖాస్తు సమర్పించాలని జిల్లా మత్స్యశాఖ అధికారి పి నరేష్ కుమార్ నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.2025-26 సంవత్సరానికి చేప పిల్లల పంపిణీ కొరకు ఆసక్తి గల చేప పిల్లల సరఫరాదారులు పెద్దపల్లి జిల్లా టెండర్లలో పాల్గొనుటకు ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము లాగే ఈ సంవత్సరానికి కూడా చేపపిల్లల సరఫరా నిమిత్తము ఈ-ప్రొక్యూర్మెంట్ ప్లాట్ ఫాం, తెలంగాణ ద్వారా బిడ్డు ఆహ్వానించడం జరిగిందని అన్నారు. నవంబర్ 18 నుండి బీడ్ డాక్యుమెంట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చుని, నవంబర్ 19న ప్రీ బీడకు సంబంధించిన మీటింగ్ అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు పెద్దపల్లి గారి చాంబర్ లో జరుగుతుందని, నవంబర్ 21 ఉదయం 10:30 గంటల నుంచి నవంబర్ 25 మధ్యాహ్నం మూడు గంటల వరకు బిడ్ దాఖలు చేయవచ్చని ఆ ప్రకటనలో తెలిపారు

## సిసిఎస్ పోలీసులు చే సూపర్ మార్కెట్ తనిఖీలు

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 17 ( ప్రజా జ్యోతి )**
ల్లారెడ్డిపేట కేంద్రంలో ఒక సూపర్ మార్కెట్ లో నిషేధిత వస్తువులు అమ్ముతున్నట్టు సమాచారం అందడంతో సిసిఎస్ పోలీసులకు అందడంతో పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టినట్టు తెలుస్తుంది. సోదాలు లో సీఐ నటేష్ పోలీస్ బృందం పాల్గొన్నారు.



# రోజురోజుకి పెరుగుతున్న చలి తీవ్రత

**వణికి పోతున్న ప్రజలు - రోడ్ల పొడవునా దట్టమైన పొగమంచు**

**ఇబ్బందులు పడుతున్న వాహనదారులు - వ్యవసాయం, రవాణాపై తీవ్ర ప్రభావం**

**వైద్యశాఖ అప్రమత్తం**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), నవంబర్ 17**
జిల్లావ్యాప్తంగా చలి తీవ్రత భారీగా పెరిగింది. గత మూడు రోజులుగా కనిష్ట ఉష్ణోగ్రతలు 10℃-12℃ సెల్సియస్ మధ్య నమోదవుతుండడంతో ప్రజలు వణికిపోతున్నారు. తెల్లవారుజాము నుంచి ఉదయం వరకు దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో అనేక మండలాల్లో రహదారి ప్రయాణాలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. సుల్తానాబాద్, ఎలిగేడు, జూలపల్లి మండలాల్లో ఉదయం 8 గంటల దాకా రహదారులు తెల్లటి పొగమంచుతో కప్పుకుపోవడంతో వాహనదారులు వేగం తగ్గించి ప్రయాణిస్తున్నారు. పెద్దపల్లి, కమాన్పూర్, పాలకుర్తి ప్రాంతాల్లో దృష్టి కనిష్ట స్థాయికి చేరిపోవడంతో ప్రమాదాల ముప్పు పెరిగింది. మంథని, అంతర్గాం, ధర్మారం పల్లెల్లో చలి కారణంగా ప్రజలు గృహాల్లోనే ఎక్కువ సమయం గడపాల్సిన పరిస్థితి నెలకొంది.రామగుండం, రామగిరి ప్రాంతాల్లో చలి తీవ్రత మరింత అధికమవడంతో రాత్రివేళ బయట తిరగడం అసాధ్యమైంది. రాత్రి 11 గంటల తర్వాత ఉష్ణోగ్రత ఒక్కసారిగా పడిపోవడంతో కూలీలు, షిఫ్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వైద్యశాఖ సమాచారం ప్రకారం జలుబు, దగ్గు, శ్వాస సంబంధిత సమస్యలతో ఆసుపత్రులను ఆశ్రయించే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. వృద్ధులు, చిన్నారులు ప్రత్యేకంగా జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. వ్యవసాయ రంగంపై కూడా చలి తీవ్ర ప్రభావం చూపుతోంది. సుల్తానాబాద్, జూలపల్లి, మంథని మండలాల్లో ధాన్యం, శెనగ, కూరగాయల పంటలు మంచు ప్రభావంతో దెబ్బతినే అవకాశముందని వ్యవసాయ అధికారులు హెచ్చరించారు. ఉదయం వ్యవసాయ పనులు నిలిచిపోవడంతో రైతుల ఆందోళన మరింత పెరిగింది.నిరాశ్రయుల కోసం పలు సామాజిక సంస్థలు, సేవా సంఘాలు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాలు చేపట్టాయి. రామగుండం, పెద్దపల్లి పట్టణాల్లో రాత్రివేళ ఆశ్రయ కేంద్రాలను తెరవాలని ప్రజా సంస్థలు అధికారులను కోరుతున్నాయి.ట్రాఫిక్ శాఖ దట్టమైన పొగమంచు కారణంగా వాహనదారులకు జాగ్రత్త సూచనలు చేస్తోంది. హైవేలు, ఘాట్ రోడ్లపై నిదానంగా ప్రయాణించాలని, లైట్లను ఆన్ చేసుకోవాలని హెచ్చరికలు జారీ చేసింది.వాతావరణ శాఖ రాబోయే 3%-%4 రోజుల్లో చలి మరింతగా పెరిగే అవకాశం ఉందని వెల్లడించింది. అత్యవసర పనులు తప్ప బయటకు రావద్దని సూచించింది.

# ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం

**ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసిన విప్**

**కోనరావుపేట: నవంబర్.17(ప్రజా జ్యోతి)**
కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని నేడు గృహ ప్రవేశం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో నేడు స్వంత ఇంటి కల సాకారం అయ్యిందని తెలిపారు..ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.%వ% కార్యక్రమంలో కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య వైస్ చైర్మన్ ప్రభాకర్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జగన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా ఉపాధ్యక్షులు ఉప్పుల గంగయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వెంగలి వెంకన్న నాగభూషణం మాజీ జెడ్పిటిసి రొట్ట రుక్మిణి నాయకులు ఇప్ప రాములు తహసిల్దార్ ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు



# సీనియర్ సిటిజన్ల సంక్షేమ చట్టంపై అవగాహన సదస్సు

**తంగళ్ళపల్లి నవంబర్ 17:(ప్రజా జ్యోతి)**
తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమం కోసం 2007లో అమలులోకి వచ్చిన చట్టంపై అవగాహన సదస్సును తంగళ్లపల్లి మండలంలోని మండేపల్లి గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించగా, దీనికి చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ టి. పర్శరాములు ముఖ్య వక్తగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పర్శరాములు మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. పుష్పలత ఆదేశాల మేరకు, సీనియర్ సివిల్ జడ్జి,కార్యదర్శి %ణూూూ% శ్రీ పి. లక్ష్మణాచారి సమన్వయంతో ఈ




అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించ చామని పేర్కొన్నారు. దేశంలోని తల్లిదండ్రులు, వృద్ధాప్య పౌరుల హక్కులను రక్షించడానికి, వారికి అవసరమైన సంరక్షణ%-%సమర్థన అందించేలా ఈ చట్టం ప్రభావవంతంగా పనిచేస్తోందని వివరించారు.సదస్సు అనంతరం ప్రభుత్వ వయోవృద్ధుల ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు,న్యాయవాదులు ఆడెపు వేణు, గుర్రం ఆంజనేయులు, వృద్ధాశ్రమ కోఆర్డినేటర్ మమత, సిబ్బంది పాల్గొన్నారు.

# నవంబర్ 19న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

**జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్ రావు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్ ౹17:**
నవంబర్ 19న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి పి. వేణుగోపాల్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ ఆవరణంలోని సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని, పెద్దపల్లి జిల్లాలోని వయవృద్ధులందరూ సకాలంలో విచ్చేసి అంతర్జాతీయ వయవృద్ధుల దినోత్సవ వేడుకలలో భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాలరావు ఆ ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జన్మదిన వేడుకలు

**సుల్తానాబాద్ నవంబర్ 17 (ప్రజా జ్యోతి)**
సుల్తానాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ , చిలుక సతీష్ ఆత్మీయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .సుల్తానాబాద్ ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మానసిక వికలాంగుల కేంద్రంలో పిల్లలకు పండ్లు పంపిణీ చేసి అనంతరం కేకు కట్ చేసి స్వీట్లు పంచడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణపూర్ మాజీ ఎంపిటీసీ మండల రమేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సమస్యలపై



పోరాటం తత్వం చిలుక సతీష్ గారిదని, సుల్తానాబాద్ మండలంలో ఎవ్వరికీ ఏ ఆపద వచ్చిన నేనున్నానంటూ ముందుంటే మానవతావాది అని ఇట్లాంటి ఉన్నత లక్షణాలు కలిగిన సతీష్ కాంగ్రెస్ పార్టీ, విజ్ఞన్న రానున్న కాలంలో తగిన గుర్తింపు ఇవ్వాలని, భగవంతుడు వారికి మంచి ఆరోగ్యాన్ని, మరింత సేవ చేసే ధైర్యాన్ని అందించాలని కోరారు..ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఒర్రె అజయ్, కోదాటి కిరణ్, కల్లెపెల్లి శంకర్ తొగర్రాయి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం అనిల్, చిలుక మల్లేష్, చిలుక శ్రీనివాస్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయూ కరీంనగర్ రూరల్ డివిజన్ అధ్యక్షులుగా మట్టెల కనకయ్య ఎన్నిక

**చిగురుమామిడి నవంబర్ 17 (ప్రజా జ్యోతి)**



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని రామంచ లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న మట్టేల కనకయ్యను విద్యుత్ శాఖలో గల యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటీయు) కరీంనగర్ రూరల్ డివిజన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సిఐటియు కరీంనగర్ జిల్లా సర్వసభ్య సమావేశంలో కనుకయ్యను ఎన్నుకున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన తోటి ఉద్యోగులందరికీ కనకయ్య కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ దీవుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని హక్కుల సాధనకు కృషి చేస్తానని చెప్పారు..ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు కే ఈశ్వర్ రావు, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలువాలా స్వామి, కరీంనగర్ రూరల్ టౌన్,అధ్యక్ష కార్యదర్శుల,సీఐటీయూ యూనియన్ సభ్యుల అందరు పాల్గొన్నారు.

## తల్లి కూతురి చేతిలో అల్లుడి హత్య.

### - ఇంటి గొడవే భర్త ప్రాణం తీసింది



మల్లాపూర్ నవంబర్ 17,ప్రజాజ్యోతి: య ం ం వ క ం డ ం అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన మండలంలోని కొత్త ధామ్ రాజ్ పల్లి ఇందిం ˇమ్మకా లనీలో చోటుచేసు కుంది. మొదట సహజ మరణమని భావించిన ఈ ఘటన,దర్యాప్తులో మాత్రం కుటుంబ కలహాలతో హత్యగా బయటపడింది. స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం,మెట్ పల్లి మండలంలోని అమ్మక్కపేట గ్రామానికి చెందిన మండపల్లి భూమేష్ కు గత ఏడు సంవత్సరాల క్రితం కొత్త ధామ్ రాజ్ పల్లి గ్రామానికి చెందిన విజయ తో వివాహం జరిగింది. ఇంటి ఖర్చుల విషయంలో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి.ఈ కలహాలు రోజురోజుకూ తీవ్రమవుతుండగా, ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో భర్త భూమేష్ (31) ను చంపేందుకు భార్య విజయ, తన తల్లి లక్ష్మి సహాయంతో చున్నీతో గొంతు బిగించి హతమార్చినట్లు దర్యాప్తులో తేలింది.అనంతరం ముక్కుమునుకుని చనిపోయినట్లుగా కనిపించేందుకు శవాన్ని వాకిట్లో పడేశారని పోలీసులు వెల్లడించారు.మేనల్లుడు నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మెట్‌పల్లి సీఐ అనిల్, మల్లాపూర్ ఎస్ఐ రాజు తెలిపారు.

## ఫీజుల పేరిట విద్యార్థులను వేధిస్తున్న ఆల్ఫోర్స్ కళాశాల యజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

### .. ప్రజావాణిలో ఫిర్యాదు చేసినకాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి బోగోజి ముఖేష్ కన్నా..



**జగిత్యాల ప్రతినిధి, నవంబర్ 17 ,ప్రజా జ్యోతి**

ఫీజుల పేరుట పేరిట విద్యార్థులను వేధిస్తున్న ఆల్ఫోర్స్ కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు,కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ముఖేష్ కన్నా ఫిర్యాదు చేశారు, అనంతరం మాట్లాడుతూ ఆల్ఫోర్స్ కళాశాల యాజమాన్యంఅకాడమిక్ ఫీజు చెల్లించనిదే ఎగ్జామ్ ఫీజు ఎట్టి పరిస్థితుల్లో తీసుకోపోమని విద్యార్థులను బెదిరిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని,ఇట్టి కళాశాల యాజమాన్యం మీద ఒక కమిటీ వేసి,పూర్తి విచారణ చేపట్టాలని , పేద మధ్య తరగతి విద్యార్థుల జీవితాలతోఆడుకు ంటున్న ఆల్ ఫోర్స్ కళాశాల యాజమాన్యం మీద చర్య తీసుకోవాలని కలెక్టర్ కు పిర్యాదుచేశామన్నారు,వీరి తో రమణ, కిషోర్, పార్థు,రాహుల్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యాసంగి బోనస్ బకాయిడబ్బులు చెల్లించాలి

### -కొనుగోలుకేంద్రాలను ప్రారంభించాలి -పత్తిరైతులకు యాప్ నుండి మినహాయింపునివాలి

### -కలెక్టరుకు వినతిపత్రం సమర్పించిన బిజెపి..



**పెద్దపల్లి జిల్లాప్రతినిధి నవంబర్17, (ప్రజాజ్యోతి)**

రాష్ట్ర రైతులకు యాసంగి బోనస్ బకాయిలు వెంటనే చెల్లించి, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకంవేసేలా చర్యలు చేపట్టాలని భారతీయ జనతాపార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా సోమవారం కలెక్టరేటు ఎదుట నిరసన చేపట్టి, వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధానకార్యదర్శి పల్లె సదానందం మాట్లాడుతూ, పంట చేతికొచ్చి మార్కెటులో తూకానికి సిద్ధంగా ఉన్నా, కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో దళారులకు తక్కువ ధరకే ధాన్యం అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వాపోయారు. కేవలం రాజకీయాలపైనే దృష్టి సారించకుండా, రాష్ట్రంలో నెలకొన్న పత్తి కొనుగోళ్ల సంక్షోభంపై, కాంగ్రెస్ ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు పత్తిని విక్రయించే రైతులకు కపస్ మొబైల్ యాప్ నిబంధన సడలించాలని, రైతులు పత్తి ఎప్పుడు తీసుకువస్తే అప్పుడు కొనుగోలు చేసే అవకాశం ఇవ్వాలన్నారు. ఎన్నికల ముందు ఎన్నో హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు రైతులను దగా చేస్తున్నదని విమర్శించారు. జిన్నింగ్ మిల్లులపై ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి వలన మిల్లులు ప్రారంభంకాకపోవడం రైతుల విక్రయాలకు ఆటంకంగా మారిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి మౌట్టం నర్సింగం, శివంగారి సతీష్, సోషల్ మీడియా కన్వినరులు అక్కెపల్లి క్రాంతికుమార్, వెల్లంపల్లి శ్రీనివాస్ రావు, సీనియర్ నాయకులు శిలావేరు ఓదెలు, జంగా చక్రధర్ రెడ్డి, భూషణవేణి శ్రీనివాస్ గౌడ్, పర్శసమయ్య, మొర మనోహర్, మంథని కృష్ణ, కసనగొట్టు విజయ్, బండ కరుణాకర్, జెట్టి రాజు, సాయి, పెండ్యాల కుమార్, రెవెల్లి సందీప్, కొప్పుల శ్రీను, వేల్పుల లక్ష్మినారాయణ, ముస్త్యాల సంతోష్, బొంకురు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

### మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో

## బాల్య వివాహాలపై అవగాహన సదస్సు



**జగిత్యాల అర్బన్, నవంబర్ 17,ప్రజాజ్యోతి**

జగిత్యాల అర్బన్ పీఎంశ్రీ దరూర్ క్యాంప్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జగిత్యాల నుండి జిల్లా బాలల పరి రక్షణ విభాగన్ నుండి చైల్డ్ లైన్ 1098 అధికారి రజిత స్కూల్ లోని పిల్లలకు బాల్య వివాహంపై అవగాహన కల్పించారు. స్కూల్లో పిల్లలకి బాల్య వివాహ చట్టం-2006, పోక్సో చట్టం -2012,మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు పై అవగాహన కల్పించడం జరిగింది.బాల్య వివాహాల నిరోధక చట్టం- 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి 21 సంవత్సరంలోపు అబ్బాయికి వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అందుకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడునని అదేవిధంగా బాల్యవివాహాల వల్ల పిల్లలకు భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని అలాగే ప్రభుత్వం నుంచి ఇచ్చే ప్రోత్సాహాలు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ వంటి పథకాలు వర్తించవని,గ్రామపంచాయతీ పరిధిలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి పిల్లల సమస్యలను గురించి చర్చించి పిల్లలకు సమస్య ఉంటే ఈ కమిటీ దృష్టికి తీసుకురావాలని కోరారు. బాలబాలికలు మత్తు కి బానిస అవ్వడం,మొబైల్ ఫోన్స్ కి దూరంగా ఉండాలని అలాగే 18 సంవత్సరాల లోపు బాలబాలికలకి రక్షణ,సంరక్షణ అవసరమైన పిల్లల కొరకు 24 గంటలు పనిచేసే ఉచిత అత్యవసర ఫోన్ సేవా సౌకర్యం చైల్డ్ హెల్ప్ లైన్1098 పోలీస్ 100, సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాల్య వివాహాలు లేని భారతదేశ కోసం ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పీఎంశ్రీ జిల్లా పరిషత్ దరూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్ నాథ్ రెడ్డి, ఐసీడీస్ సూపర్వైజర్ స్వరూప రాణి, సహాయ ఎన్ జిఓ నుండి లహరి, అంగన్వాడి టీచర్ శ్యామల, ఆశా వర్కర్ అంజలి, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీలత, గంగయ్య, పవన్, షకీల్, ప్రభాకర్తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

### వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**జగిత్యాల ప్రతినిధి,నవంబర్17,ప్రజాజ్యోతి..**

ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు,కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలనుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి త్వరగా పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులనుఆదేశించారు, ప్రజావాణి కి మొత్తం 24 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, బి.రాజగౌడ్, జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సూధన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు కసరత్తు

**పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**ప్రమాద స్థలాల గుర్తింపు.... ప్రమాదాల నివారణ చర్యలకు దిశా నిర్దేశం.**

**బ్లాక్ స్పాట్ ను సందర్శించిన రామగుండం పోలీస్ కమీషనర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), నవంబర్ 17:** రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు ఏర్పాటుచేసిన అరైవ్ %ఁ% అలైవ్' రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమం రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యంగా తీసుకున్న ముఖ్యమైన చర్యగా సీపీ పేర్కొన్నారు. రాజీవ్ రహదారిపై తరుచూ రోడ్డు ప్రమాదాల వలన ప్రజల ప్రాణల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రమాదాల నివారణకు చర్యలకు డిజిపి గారు చేపట్టిన "అరైవ్.. అలైవ్" కార్యక్రమం లో భాగంగా రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ హెచ్ ఆర్ కె సంస్థ అధికారులతో కలిసి గోదావరిఖని బి - గెస్ట్ హౌస్ మూల మలుపు వద్ద, ఇందారం క్రాస్ రోడ్ వద్ద బ్లాక్ స్పాట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మూలమలుపు వద్ద ఏర్పాటు చేస్తున్నా ఐలాండ్ ల ఏర్పాటు డిజైన్, గతంలో ప్రమాదాలు జరగడానికి గల కారణాలు, ప్రమాదాల నివారణ చర్యలు, రేడియం బ్లింకర్స్, స్టడ్స్, సిసి కెమెరాల ఏర్పాటు ప్రమాద స్థలాల గుర్తింపు, తదితర అంశాలపై అధికారులతో చర్చించి దిశా నిర్దేశం చేశారు. రోడ్డు సేఫ్టీ కమిటీ లు ఏర్పాటు చేసి ప్రమాదాలపై క్షేత్ర స్థాయిలో బ్లాక్ స్పాట్ లను సందర్శించి, కారణాలపై సమీక్షా జరిపి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. సీపీ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలకు గురై ఎన్నో కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నాయని, కుటుంబాలు దెబ్బతింటున్నాయని, ప్రతిరోజూ జరుగుతున్న ప్రమాదాలను గుర్తు పెట్టుకొని ప్రజల్లో భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెరగాలని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణాలని చెప్పారు. ట్రాఫిక్ నియమాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి చేరవేసి, ప్రమాదరహిత రామగుండం కమీషనరేట్ గా నిర్మించేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారని సీపీ స్పష్టం చేశారు.అరైవ్ అలైవ్ ద్వారా విద్యార్థుల్లో, యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే కాకుండా, ట్రాఫిక్ నియమాలను పాటించాల్సిన అవసరాన్ని కూడా స్పష్టంగా తెలియజేశారు.ఈ కార్యక్రమం లో గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, రోడ్ సేఫ్టీ టీమ్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్ఐ లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భారత గడ్డపై వందేళ్ల ప్రస్థానం కమ్యూనిస్టు పార్టీది

**సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి**



**తిమ్మాపూర్ నవంబర్ 17 (ప్రజాజ్యోతి)** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల%శీ% ఇంద్రనగర్ గ్రామంలో బస్సు జాతను ఉద్దేశించి చాడ వెంకట రెడ్డి మాట్లాడుతూ సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లా జోడేఘాట్ నుండి ప్రారంభమై బస్సుజాత భద్రాచలం వరకు కొనసాగుతుంది డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే వంద సంవత్సరాల ఉత్సవాల ముగింపు బహిరంగ సభ సందర్భంగా బస్సు జాతను నిర్వహిస్తున్నట్టు తెలిపారు దానిలో భాగంగా తిమ్మాపూర్ మండలం ఇంద్రనగర్ స్టేజి వద్ద బస్సు జాతకు తిమ్మాపూర్ మండల సమితి పక్షాన మండల కార్యదర్శి బోయిని తిరుపతి ఆధ్వర్యంలో జాతకు ఘన స్వాగతం తెలిపి రాష్ట్ర జాతీయ నాయకులకు పూలమాలతో స్వాగతం తెలిపి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సిపిఐ వందేళ్ళ పోరాటపటిమను ప్రజలకు తెలిసేలా వివరించారు చాడ వెంకటరెడ్డి తెలంగాణ సాయుధ పోరాటంలో 4500 మంది వీరమరణం పొంది పది లక్షల ఎకరాలను పేద ప్రజలకు పంచిన ఘనత కమ్యూనిస్టు పార్టీది అని తెలిపారు అలాగే తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన కామ్రేడ్ అనబేరి ప్రభాకర్ రావు సాయుధ పోరాటంలో విరోచిత పోరాటం చేసి రజాకార రాక్షస పాలన నుండి తెలంగాణ పల్లెలను రక్షించుకున్నాడని అంతటి గొప్పవీరుడు తిమ్మాపూర్ మండల వాసి అయినందుకు మనకు ఎంతో గర్వంగా ఉందని తెలిపారు డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే వంద సంవత్సరాల భారీ బహిరంగ ముగింపు సభను ఐదు లక్షల మందితో నిర్వహిస్తున్నామని దీనికి అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున కమ్యూనిస్టులు రైతులు ప్రజాసంఘాల నాయకులు కార్మికులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జాత నాయకులు తక్కలపల్లి శ్రీనివాస్ రావు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, కలవేని శంకర్ డిహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి,మారుపాక అనిల్ కుమార్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, మణికంఠ రెడ్డి కరీంనగర్ జిల్లా కార్యదర్శి,పంజాల శ్రీనివాస్ జిల్లా కార్యవర్గసభ్యులుపొనగంటికేదారిమండల కార్యదర్శి బోయిని తిరుపతి,సహాయ కార్యదర్శి పిట్టల శ్రీనివాస్ సూర%శీ% మల్లేశం ఇంద్రనగర్ గ్రామ శాఖ కార్యదర్శి గంగిపల్లి శంకర్ గన్నేరువరం మండల కార్యదర్శి చొక్కల శ్రీశైలం కాంతాలతిరుపతిరెడ్డి పిట్టల తిరుపతి రాములు భద్రయ్య ఎస్ రాజయ్య రమేష్ వివిధ గ్రామాల కార్యదర్శులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీర్నపల్లి మండల కేంద్రంలో ఇంటర్ పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలి



**వీర్నపల్లి నవంబర్ 17 (ప్రజా జ్యోతి )** వీర్నపల్లి మండల కేంద్ర ము ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రతి సంవత్సరము 200 మంది విద్యార్థులు విద్యార్థుల్లో ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి ఎల్లారెడ్డిపేట పరీక్ష కేంద్రాల్లో రాయడానికి వెళ్తూ ప్రమాదాల గురి అవుతున్నారని బస్సు సౌకర్యము ఇబ్బందిగా మారిందని ప్రైవేట్ వాహనాలను వెళ్తున్నారు ,ప్రమాదాల నివారించడం కొరకు వీర్నపల్లి మండలంలోని పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రజాసంఘాల నేతలు మల్లారం అరుణ్ ,మనోజ్ కుమార్ ,జూలపల్లి మనోజ్ ,నాయకులు విద్యార్థులు వీర్నపల్లి మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.

## ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు పటిష్ట కార్యాచరణ సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), నవంబర్-17:** ధర్మారం మండలంలోని వివిధ ప్రాజెక్టుల కింద చేపట్టిన ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధర్మారం మండలానికి సంబంధించి నీటిపారుదల పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ధర్మారం మండలం బొమ్మారెడ్డి పల్లి గ్రామంలో నూతనంగా రెండు కాల్వలు నిర్మిస్తే మిగిలిన భూమికి సాగునీరు అందే అవకాశం ఉందని, దీనికి సంబంధించి సర్వే పూర్తి చేసి భూ సేకరణ ప్రతిపాదనలు, సిద్ధం చేయాలని అన్నారు. ధర్మారం మండలంలో నీటి పారుదల ప్రాజెక్ట సంబంధించి ఆయకట్టు సాగు నీరు అందించేందుకు వీలుగా అవసరమైన కాల్వల నిర్మాణానికి పెండింగ్ భూ సేకరణ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన మోనా



గోదావరిఖని ఫైవ్ ఇంక్లైన్ కు చెందిన కైలాస లక్ష్మీకాంతరావు,సంధ్యారాణి దంపతుల ద్వితీయ కుమార్తె మోనా బిటెక్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ విభాగంలో (ఏఐ) ప్రతిభ కనబరిచింది.హుజురాబాద్ కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ చదువుతున్న కైలాస మోనా జెఎన్‌టీయు అఫిలియేటెడ్ కాలేజీలన్నింటిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరచి గోల్డ్ మెడల్ సాధించింది.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ కోర్సులో ప్రవేశం పొందినప్పటి నుంచే మోనా పట్టుదలతో పాఠ్యాంశాన్ని ఆకళింపు చేసుకుందని,కళాశాల అధ్యాపకుల సూచనలతో పాటు స్వయంగా గూగుల్ ద్వారా విషయ పరిజ్ఞానాన్ని మరింత విస్తరించుకుందని తల్లిదండ్రులు పేర్కొన్నారు.కళాశాల యాజమాన్యం అందించిన సహకారం,ప్రత్యేక శ్రద్ధ మోనా విజయానికి ప్రధాన కారణమన్నారు.గోల్డ్ మెడల్ సాధించిన మోనాను కిట్స్ కళాశాల యాజమాన్యం అభినందించింది.త్వరలో జరగనున్న విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో మోనాకు గోల్డ్ మెడల్ ప్రదానం చేయనున్నట్లు తెలిపింది.

## నషా ముక్త్ భారత్ అభియాన్ వేడుకలు పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), నవంబర్-17:** పెద్దపల్లి జిల్లాలో నషా ముక్త్ భారత్ అభి అని వేడుకలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష నషా ముక్త్ భారత్ అభియాన్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల వాడటం వల్ల కలిగే నష్టాలను, మాదక ద్రవ్యాల నుంచి కోలుకునే మార్గాలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు భారత్ అభియాన్ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ ఇన్చార్జి కవిత, పుష్పలత , హౌసింగ్ పీడీ రాజేశ్వర్, డిసిహెచ్ఎస్ శ్రీధర్,సూపరెంట్ రాజయ్య, డి సి పి ఓ జితేందర్, ఫీల్ రెస్పాన్స్ ఆఫీసర్ స్వర్ణలత, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల సంబంధిత అధికారులుపాల్గొన్నారు.

## ఖాకీ కర్తవ్యం డయాల్ 100 కాల్‌కి సత్వర స్పందన

**ఆపదలో ఉన్న వ్యక్తి ని ఆదుకొన్న బ్లూ క్లోట్స్ సిబ్బంది**

**ఎన్టిపిసి ,(ప్రజా జ్యోతి),,నవంబర్ 17:**



రామగుండం పోలీస్ కమీషనరేట్ ఎన్టీపీసీపోలీస్ స్టేషన్ పరిధి ఎన్టీపీసీ -ఎస్బిఐ బ్యాంక్ వద్ద రోడ్డుపై పడిపోయిన వ్యక్తిని గమనించిన ప్రజలు 100కు ఫోన్ చేయగా, వెంటనే స్పందించిన బ్లూ క్లోట్స్ విధుల్లో ఉన్న కానిస్టేబుల్ నవీన్ రావు ఘటనాస్థలికి చేరుకుని ప్రమాదానికి గురైన బాధితుడిని తక్షణమే గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించేలా చర్యలు తీసుకున్నారు. కష్టసమయం, ఆపదలో ఒక వ్యక్తి ఉన్నాడు అని ప్రజలు డయాల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వగా బ్లూ క్లోట్స్ కానిస్టేబుల్ చూపిన సత్వర స్పందన, ప్రజల రక్షణకై ప్రజలకు పోలీస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది అనే నమ్మకం, భరోసా, సేవాభావాన్ని అక్కడి ప్రజలు ప్రశంసించారు. పోలీస్ కానిస్టేబుల్ నవీన్ ని ఎస్ ఐ ఉదయ్ కిరణ్, అధికారులు అభినందించారు.

## వృద్ధురాలి మేడలో పుస్తెల తాడు లాక్కెళ్ళిన దొంగ అరెస్ట్ రిమాండ్

**నిందుతుని వద్ద 20,150/- రూపాయలు స్వాధీనం**

**సీసీ కెమెరాల ఆధారంగా నిందితుని అరెస్ట్**



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 18 (ప్రజా జ్యోతి ).సిరిసిల్ల పట్టణ పరిధిలోని మెహర్ నగర్ కి చెందిన గాదె రాణి అనే వృద్ధురాలు ఇంటిలో ఒక్కతే తలుపులు దగ్గర పెట్టుకొని పడుకొని ఉండగా సిరిసిల్ల పట్టణం శాంతి నగర్ కి చెందిన మెరుగు భాస్కర్ అనే వ్యక్తి తేదీ15-11-2025 రోజున మధ్యాహన సమయంలో తలుపులు తీసుకిని లోనికి వచ్చి గాదె రాణి మెడలోని బంగారు పుస్తెల దొంగలించె ప్రయత్నంలో రాణి పుస్తేల తాడుని గట్టిగా పట్టుకొనగా దొంగ చేతికి పూస్తే, రెండు గుండ్లు రాగా వాటిని పట్టుకొని దొంగ పారిపోగా,రాణి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో బాగంగా రెండు బృందాలు ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ఆధారంగా భాస్కర్ ని తన ఇంటి వద్ద అరెస్ట్ చేసి విచారించగా భాస్కర్ నేరం ఒప్పుకొనగా దొంగిలించిన సొత్తు అమ్ముకొని వచ్చిన డబ్బులు జల్సాలకు వాడుకోగా మిగిలిన డబ్బులు సీజ్ చేసి ఈరోజు రిమాండ్ కి.తరలించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.విధిగా ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తద్వారా నేరాలను నియంత్రించవచ్చని,సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు,వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని ఇన్స్పెక్టర్ తెలిపారు

## కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత అల్పాహార వితరణ

**కరీంనగర్, నవంబర్ 17: ప్రజాజ్యోతి**



లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320జి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం 869వ దినోత్సవాన్ని చేరుకుంది. లయన్ కాల్వ రవి యాదవ్ -సుమలత దంపతుల పెళ్లి రోజు సందర్భంగా, లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ (ఎంజేఫ్) వారి సౌజన్యంతో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో 200 మందికి పైగా అవసరార్థులకు ఉచిత అల్పాహారం వితరణ చేపట్టారు. కార్యక్రమంలో లయన్స్ సభ్యులు కాల్వ రవి యాదవ్, చింతల కిషన్ పటేల్ (పిజెడ్ సి), బట్టు రాజేందర్, కామిరెడ్డి నరసింహారెడ్డి, మసినేని చక్రధర్, ఆసిరి సుమన్, బద్దం మల్లారెడ్డి (జెడ్ సి), పాత కిరణ్ కుమార్, జిల్లా కృష్ణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన లయన్ రావికంటి కృష్ణ కిషోర్, జిల్లా మీల్స్ ఆన్ వీల్స్ చీఫ్ కోఆర్డినేటర్, అవసరార్థులను చేరుకునే సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు

# ఆయిల్ ఫామ్ పంటపై అవగాహన సదస్సు

**- రైతులకు లాభదాయకమైన పంట ఆయిల్ ఫామ్ - సింగిల్ విండో చైర్మన్ గ ముత్యాల బలరాం రెడ్డి**



**ధర్మారం,నవంబర్ 17(ప్రజా జ్యోతి న్యూస్):**

వ్యవసాయ ఉద్యాన,సహకార శాఖ ఆధ్వర్యంలో ధర్మారంలో రైతు వేదికలో ఆయిల్ పామ్ పంట సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులను ఉద్దేశించి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నంది మేడారం చైర్మన్ ముత్యాల బాలరాంరెడ్డి మాట్లాడుతూ...నంది మేడారం సొసైటీ పరిధిలోని గ్రామాల్లో ఈ రబి కాలనికి 100ఎకరాల్లో పామాయిల్ పంట సాగు చేపడుతామని రైతులు కొత్తతరం పామాయిల్ పంటను సాగు చేసి అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు.మేడారం సొసైటీ పరిధిలో ఉన్న రైతులు ముందుకు రావాలని ఆయిల్ పంట సాగు చేసే రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పండించిన పంటను అమ్ముకోవడానికి ఎటువంటి ఇబ్బందులు ఉండని పంట ఆయిల్ పామ్ పంట అని ఇప్పటికే మండలం లో 250ఎకరాల సాగు చేస్తున్నామన్నారు.మండలం లో2025-2026 సంవత్సరానికి గాను మరో 100 ఎకరాలకు పైగా పామాయిల్ పంట సాగు చేపట్టడం జరుగుతుందని రానున్న రోజుల్లో అధిక మొత్తంలో ఈ పంటను రైతులు సాగు చేయాలని పేర్కొన్నారు.ఆయిల్ ఫామ్ లో అంతర పంటలుగా మొక్కజొన్న,పత్తి, వేరుశెనగ,సాగు చేయవచ్చన్నారు. ఒక ఎకరా వరి పండించే నీటితో నాలుగు ఎకరాల ఆయిల్ పామ్ పంటను పండించడం జరుగుతుందని అడవి జంతువులు,కోతులు,పక్షుల బెడద ఉండని పంట,పకృతి విపరీత్యాలు తట్టుకునే పంట ఆయిల్ పామ్ పంట మాత్రమే అని వివరించారు.మండల ఉద్యాన విస్తరణాధికారి బి. మహేష్ గారు మాట్లాడుతూ ఉద్యానవన శాఖ నుండి రైతులకు 90శాతం సబ్సిడీతో మొక్కలుఅందిస్తున్నామని 100% సబ్సిడీతో ఎస్సీ ఎస్టీ రైతులకు డ్రిప్పు పరికరాలు బీసీ సన్న చిన్న కారు రైతులకు 90% సబ్సిడీతో ఆయిల్ పామ్ పంటకు డ్రిప్పును అందిస్తున్నామన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు చేసే రైతులకు నాలుగు సంవత్సరాలు ఉద్యాన శాఖ నుండి ప్రతి సంవత్సరం ప్రోత్సాహం అందిస్తామని, పండించిన పంట అమ్ముకోవడానికి 6నుంచి 8 నెలల్లో ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ ప్రారంభమవుతుందని ప్రస్తుతానికి మార్కెట్లో టన్నుకు ఆయిల్ ఫామ్ గెల్ల ధర 19700 ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మండలవ్యవసాయ విస్తరణ అధికారి ఏ.అఖిల,ప్రాథమిక సహకార సంఘం కార్యనిర్వాహక అధికారి మల్లేష్,పాక్స్ వైస్ చైర్మన్ సమంతుల రాయమల్లు,మనిటరింగ్ అధికారి సత్యనారాయణ,తిరుమల అయిల్ కేమ్ ఇండియ ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ ఫీల్డ్ స్టాఫ్ హరీష్,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన

**- అభివృద్ధి నిరంతర ప్రక్రియ - పల్లెల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**గంగాధర ప్రతినిధి నవంబర్ 17:(ప్రజా జ్యోతి)**

గంగాధర మండలంలో రూ. 1.15 కోట్లతో అభివృద్ధి పనులను సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేసి ప్రారంభించారు.మండలంలోని గట్టుభూత్కూర్లో రూ. 20 లక్షలు, గంగాధరలో రూ. 20 లక్షలతో నిర్మిస్తున్న ఆరోగ్య ఉప కేంద్రాల భవన నిర్మాణానికి, వెంకంపల్లి లో రూ. 20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి, రూ. 5 లక్షలతో ప్రెస్ క్లబ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గంగాధరలో రూ. 44 లక్షలతో , మధురానగర్ లో రూ. 11 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను, రూ. 11 లక్షలతో మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్ మరమ్మత్తు పనులను, మండల కేంద్రంలో రూ. 5 లక్షలతో నిర్మించిన సబ్ డివిజన్ కాంపౌండ్ వాల్, రూ. 5 లక్షలతో నిర్మించిన బతుకమ్మ ఘాట్,రూ. 5 లక్షలతో అంబేద్కర్ సంఘ భవనంలో వేసిన సీసీ ప్లాట్ ఫామ్ ను ఎమ్మెల్యే సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోని పల్లెల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి పల్లెను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, రాష్ట్రానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామన్నారు. చొప్పదండి నియోజకవర్గం లోని గంగాధర మండలానికి ఇప్పటికే ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేసినట్లు తెలిపారు. నారాయణపూర్ రిజర్వాయర్ కింద ముంపునకు గురవుతున్న భూములు ఇండ్లకు సంబంధించి నిర్వాసితులకు రూ. 23.50 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని, రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నిలుపుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ సంక్షేమ ప్రజల్లో ప్రచారం చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించే దిశగా పనిచేయాలని సూచించారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపునిచ్చి కాపాడుకుంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, ఎంపీడీవో రామ్ ,మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,బుచ్చన్న, రామిడి రాజిరెడ్డి,పడాల రాజన్న,తాళ్ళ శ్రీనివాస్, గంగాధర ప్రవీణ్,తాళ్ళ సురేష్,బుర్ర గంగన్న, రాజగోపాల్ రెడ్డి,దోర్నాల శ్రీనివాస్ రెడ్డి,సత్తు కనుకయ్య, పడితపల్లి కిషన్,తోట సంధ్య ,వేముల అంజి,రోమాల రమేష్,బాపు రెడ్డి,మేర్గ కొండయ్య, స్వామి,గరిగంటి కరుణాకర్,దికొండ మధు , సతీష్, మహేష్, శంకరయ్య,చందు,నగేష్,కొల ప్రభాకర్,మ్యాక వినోద్, మహేష్,గంగివేణి నవిన్, మంత్రి మహేందర్,తదితరులు పాల్గొన్నారు.



# సహకార వ్యవస్థ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు




**ఎలిగేడు నవంబర్ 17( ప్రజా జ్యోతి)**
సహకార వ్యవస్థ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామరావు అన్నారు సోమవారం 72వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా ఎలిగేడు మండలం కేంద్రంలోని ఎలిగేడు ప్రాథమిక సహకార కార్యములు జరిగిన కార్యక్రమంలో సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సహకార వ్యవస్థ సహకారం అనేది అభివృద్ధికి. సహకార వ్యవస్థ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను వెన్నుముక్కలాగా నిలుస్తుందని అన్నారు. రైతులు కార్మికులు చిన్న వ్యాపారవేత్త వీరి అభివృద్ధిలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రభుత్వం సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి పలు కార్యక్రమం చేపట్టిందని. ప్రతి గ్రామంలో సహకార భవన రూపొందించితేనే గ్రామాలు ఆర్థికంగా ఎంతో బలపడుతున్న సభ్యులు భాగస్వామితో నడిచే సహకార సంఘాలు పారదర్శకంగా నమ్మకంగా పని చేస్తే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని. పలు వ్యవసాయ రంగాల పై రుణాలు విషయంలో సహకార సంస్థల సేవలు అమూల్యం అని పేర్కొన్నారు. అనంతరం ఎలిగేడు మండలంలోని పలు గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ 33 మందికి చెక్కులు రూ. 33,03,828 /- లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమాలు. ఎలిగేడు పిఏసిఎస్ గోపు విజయభాస్కర్ రెడ్డి, పి ఎస్ సి ఎస్ సి దూళికట్ట చైర్మన్ పుల్లూరు వేణుగోపాలరావు, ఏడిఏ శ్రీనాథ్,శాస్త్రవేత్త భాస్కరరావు, ఎలిగేడు ఎమ్మార్వో యాకన్న,.ఎంపీడీవో భాస్కరరావు,ఏవో ఉమాపతి,మహేష్, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంఘం డైరెక్టర్లు ,రమేష్ బాబు ,కొండ తిరుపతి ,మధుకర్ ,పుల్లారావు, రైతులు, లబ్ధిదారులుతదితరులు పాల్గొన్నారు

# టిడిపి సీనియర్ నేత కళ్యాడపు ఆగయ్య గుండె పోటుతో మృతి

### - నేడు అంత్య క్రియలు - ప్రముఖుల సంతాపం

**కరీంనగర్ టౌన్, నవంబర్ 17 ప్రజాజ్యోతి**
తెలుగుదేశం పార్టీ (టీడీపీ) సీనియర్ నాయకులు, పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు కృషి చేసిన కళ్యాడపు ఆగయ్య కన్నుమూశారు. ఆయన మరణం పట్ల టీడీపీ శ్రేణులతో పాటు నందమూరి అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పార్టీ సిద్ధాంతాల కోసం, దాని బలోపేతం కోసం ఆయన చేసిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని పలువురు నాయకులు కొనియాడారు.నమ్మిన సిద్ధాంతాల కోసం, పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన ఆగన్న లేని లోటును పూడ్చలేనిదని వారు అన్నారు. ఆగయ్య అంత్యక్రియలు నేడు జరుగనున్నాయి.



**ఆగయ్య మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ సంతాపం**
సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కళ్యాడపు ఆగయ్య మరణ వార్త తనను కలిచి వేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి మహానేత ఎన్.టి. రామారావు కి ప్రియమైన శిష్యునిగా ఆ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి విశ్వాసపాత్రునిగా పనిచేసిన ఆగయ్య జీవితం తెరిచిన పుస్తకం లాంటిదని పేర్కొన్నారు.కళ్యాడపు ఆగయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సంతాపం**
కళ్యాడపు ఆగయ్య 1983 తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి దివంగత నేత ఎన్టీ రామారావు వీరాభిమానిగా, క్లిష్ట పరిస్థితుల్లో సైతం పార్టీని వీడకుండా టిడిపిలో కొనసాగుతూ పార్టీ నిర్మాణమే లక్ష్యంగా పదవి కంటే పార్టీ ముఖ్యమని భావించి నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి పని చేసిన సీనియర్ రాజకీయ నాయకులు టిడిపి నేత కళ్యాడపు ఆగయ్య అని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.మృతి పట్ల తీవ్ర సంతాపం తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ పక్షాన ఘన నివాళులు అర్పించారు. వారి మృతి పట్ల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# నారాయణపూర్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**సుల్తానాబాద్ నవంబర్ 17 (ప్రజా జ్యోతి)**
మండలంలోని నారాయణపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలుక సతీష్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి జండా చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ మండల రమేష్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో సతీష్ ఎల్లప్పుడూ ముందుండే నాయకుడు అన్నారు. పార్టీకి ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు అలంకరించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పన్నాల రాములు అన్నమనేని కొండలరావు కల్లేపెల్లి శంకర్ ఎలిగేటి సదానందం వేగోళం మల్లికార్జున్ మారేదు కొండ సది నరేష్ రాకేష్ కుమార్ కొండ కుమార్ వెంకటేష్ నరేష్ ప్రభాకర్ శ్రీకాంత్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు

# ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలి

**వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ : రొండి రాజు**

**నమిలిగుండుపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఏఎంసీ చైర్మన్ రొండి రాజు**

**వేములవాడ,నవంబర్ 17 (ప్రజాజ్యోతి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు రైతులను ప్రభుత్వ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తమ పంటను విక్రయించి, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని సూచించారు. సోమవారం ఆయన వేములవాడ రూరల్ మండలంలోని నమిలిగుండుపల్లి లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సౌకర్యాలు, బరువుతీసే పద్ధతులు, నిల్వ, రవాణా ఏర్పాట్లను ఆయన సమగ్రంగా పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్ల వేగవంతం చేయాలని, తేమశాతం నిబంధనలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని వ్యవసాయ అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.రైతులు కేంద్రానికి తీసుకొచ్చిన ధాన్యం నిల్వ,రవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌళిక సదుపాయాలు అందుబాటులో ఉండాలని సూచించిన రొండి రాజు, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన బకాయిలను రైతులకు సకాలంలో చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామీణ స్థాయిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరను నేరుగా రైతులకు అందించడం లక్ష్యమని ఆయన తెలిపారు. దళారుల జోక్యం లేకుండా నేరుగా కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాల్సిందిగా రైతులను కోరారు. మద్దతు ధర, కొనుగోలు విధానాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని వ్యవసాయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, కొనుగోలు కేంద్రం సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.



# శివాలయంలో. భక్తులు .ప్రత్యేక పూజలు

**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్ 17 (ప్రజాజ్యోతి)**



మండల కేంద్రంలో గల. పురాతన. శివాలయంలో. కార్తీక .మాసం. చివరి సోమవారంలో భక్తులు అధిక .సంఖ్యలో పాల్గొని. ఉసిరి చెట్టు కింద .దీపారాధన .చేసి. ప్రత్యేక పూజలు చేశారు. పూజారి. రా పర్తి. రమేష్. భక్తులకు ఎలాంటి. ఇబ్బందులు కలగకుండా. తగు ఏర్పాట్లు .చేస్తూ ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర ప్రతినిధి నవంబర్ 17:(ప్రజా జ్యోతి)**



గంగాధర మండలం కురిక్యాల గ్రామానికి చెందిన భీమనాతిని సత్యవ్వ అనే మహిళ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురైన ఘటన సోమవారం చోటు చేసుకుంది. మండలంలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సలకు వెళుతున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రమాదాన్ని గమనించి తక్షణమే తన వాహనాన్ని ఆపి సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన మహిళను దగ్గరుండి స్థానిక పోలీస్ వాహనంలో కరీంనగర్ ఆసుపత్రికి తరలించి, వెనువెంటనే ఆసుపత్రి వైద్యులతో ఫోనులో మాట్లాడి గాయపడిన మహిళకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ప్రమాదంలో గాయపడిన మహిళను స్వయంగా ఆసుపత్రికి తరలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సేవాభావనికి మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

# రాజన్న ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన విప్

### వేములవాడ చేరుకున్న హైడ్రాలిక్ రిగ్ ( ఫైల్స్ మిషన్)

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 17 (ప్రజా జ్యోతి )రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .. భీమేశ్వర సదన్ ఆవరణలో జరుగుతున్న శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గారి ప్రవచన కార్యక్రమానికి విప్ హాజరయ్యారు.అనంతరం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న విస్తరణ అభివృద్ధి పనులను సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆలయ అధికారాలతో కలసి పరిశీలించారు.. ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన క్యూలైన్లు, బ్యారికేడ్లు, ఆలయ ప్రాంగణం,కల్యాణ కట్టలను పరిశీలించి కళ్యాణ కట్ట నిర్మాణం పై విప్ అధికారులకు పలు సూచనలు చేశారు.

**వేములవాడ చేరుకున్న హైడ్రాలిక్ రిగ్ ( ఫైల్స్ మిషన్)**

రాజన్న ఆలయ విస్తరణలో భాగంగా పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గత సంవత్సరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.. ప్రస్తుతం 150 కోట్లతో ఆలయ విస్తరణ



పనులు జరుగుతున్నాయి..ఆలయ విస్తరణ మరియు అభివృద్ధి పనులలో భాగంగా గుడి చెరువు ఆవరణను పరిశీలించి, ఫైల్ ఫౌండేషన్ వేయడానికి అవసరమైన హైడ్రాలిక్ రిగ్ (ఫైలింగ్ రిగ్) చెన్నై నుండి వేములవాడకి వచ్చిన విషయం తెలుసుకుని, ప్రభుత్వ విప్ దానిని పరిశీలించి సంబంధిత అధికారులను త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.వారి వెంట ఆలయ ఈవో రమాదేవి,ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, ఏఈఓ బ్రహ్మనగర్ శ్రీనివాస్, అశోక్ మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జోరుగా అభివృద్ధి పనులు

- భక్తులకు తీవ్ర ఇబ్బందులు - అనుబంధ భీమేశ్వరాలయంలో దర్శనానికి బారులు తీరిన భక్తులు
- అధికారుల నిర్లక్ష్యంపై భక్తుల ఆగ్రహం
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతోనే భక్తుల బాధలు దూరం - స్థానికులు, భక్తులు






**వేములవాడ,నవంబర్ 17 (ప్రజాజ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా, దక్షిణ కాశీగా పేరు గాంచిన, ప్రముఖ ప్రసిద్ధ శైవక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్న నేపథ్యంలో అనుబంధ దేవాలయమైన భీమేశ్వరాలయం వద్ద భక్తుల రద్దీ తీవ్రంగా పెరిగింది. ప్రత్యేకంగా కార్తీక మాస సోమవారం, స్వామివారి ఆరాధనకు అత్యంత విశిష్టమైన రోజుగా ఉండడంతో తెల్లవారుజాము నుంచి భారీగా భక్తులు తరలివచ్చారు. అయితే, రద్దీకి సరిపడా ఏర్పాట్లు లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతూ, అధికారులపై ఘాటుగా విమర్శలు గుప్పిస్తున్నారు.

**ఇంజనీరింగ్ విభాగం వైఫల్యం - మార్గదర్శక బోర్డులు లేక గందరగోళం**

ఆలయ అభివృద్ధి పేరుతో ప్రధాన మార్గాలు, అంతర్గత ప్రాంగణం అన్నీ తవ్వకాలు, బారికేడింగ్‌లతో నిండిపోయాయి. కానీ ఎక్కడికి ఎలా వెళ్లాలో, దర్శనం, ప్రతిష్ఠ, ప్రసాదం కోసం మార్గాలు ఏవో సూచించే సూచికా బోర్డులు పూర్తిగా లేనట్టే-ఉన్నాయని భక్తులు ఆరోపిస్తున్నారు.సందర్శకుల ప్రవాహం అధికంగా ఉన్న రోజుల్లో కూడా కనీసం తాత్కాలిక బోర్డులు, సిబ్బంది దారి చూపించేందుకు తగిన చర్యలు తీసుకోకపోవడం ఆగ్రహానికి కారణమైంది.

**కళ్యాణం టికెట్లు లభ్యం కాక భక్తుల అసహనం**

సోమవారం, కార్తీక మాసం కావడంతో భక్తులు శివపూజలలో భాగంగా శ్రీ స్వామివారి కళ్యాణం చేయించేందుకు ఎక్కువగా తరలివచ్చారు. అయితే అలాంటి ప్రత్యేక రోజునే కళ్యాణం టికెట్లు అందుబాటులో లేకపోవడం భక్తుల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీసింది.

టికెట్ల పంపిణీ విధానం అస్పష్టంగా ఉందని, డిమాండ్ తెలిసినప్పటికీ ముందస్తు ఏర్పాట్లు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని భక్తులు వ్యాఖ్యానిస్తున్నారు. మామూలు రోజుల్లోనే ఇబ్బందులు సమ్మక్క-సారక్క జాతరలో పరిస్థితి ఎలా?ప్రస్తుతం సాధారణ రోజుల్లోనే భక్తులు ఇన్ని ఇబ్బందులు పడుతున్నారంటే,సమ్మక్క-సారక్క జాతర సమీపిస్తున్న సమయంలో, రోజుకు లక్షల్లో భక్తులు వేములవాడ వచ్చేందుకు అవకాశం ఉంది. అప్పుడు పెద్ద ఎత్తున జనసందోహం ఏర్పడుతుందని స్పష్టంగా తెలిసినా, ఆలయ అధికారులు ఇంకా సమగ్రమైన ప్రణాళికను అమలు చేయలేదన్న భావన స్పష్టమవుతోంది.

**భక్తుల డిమాండ్ -వెంటనే సమగ్ర ప్రణాళిక ప్రకటించండి**

“అభివృద్ధి పనులు చేయడం మంచిదే కానీ భక్తుల సేవలు మెరుగుపరచడం అత్యవసరం.” సమ్మక్క సారక్క జాతరలో వచ్చే భారీ రద్దీని దృష్టిలో పెట్టుకుని వెంటనే సమగ్ర ట్రాఫిక్ ప్లాన్,క్యూ లైన్ల పొడిగింపు,తాత్కాలిక సూచిక బోర్డుల ఏర్పాటు, టికెట్ల విక్రయ వ్యవస్థలో పారదర్శకత,తాత్కాలిక సిబ్బంది నియామకం వంటి చర్యలు తీసుకోవాలని భక్తులు ఆలయ పరిపాలనకు విజ్ఞప్తి చేస్తున్నారు.

**ప్రభుత్వ విప్ - ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ అత్యవసరం**

వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నేతృత్వంలో శరవేగంగా వేములవాడ రాజన్నాలయ అభివృద్ధి పనులు జరుగుతుండటం హర్షణీయం.రాజన్నాలయ అధికారులకు క్షేత్రస్థాయిలో మార్గదర్శనం చేసి,భక్తులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించేందుకు విప్ శ్రీనివాస్ ప్రత్యేక చొరవ అత్యవసరం, అనివార్యం అని స్థానిక ప్రజలు,పలువురు భక్తులు కోరుతున్నారు.

## సామూహిక దీపోత్సవ కార్యక్రమాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### రాజన్న ఆలయంలో ఘనంగా సామూహిక కార్తీక దీపోత్సవం

**వేములవాడ,నవంబర్ 17 (ప్రజాజ్యోతి)**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు అక్టోబర్ 22 (బుధవారం) నుండి నవంబర్ 20 (గురువారం) వరకు నిర్వహిస్తున్న సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి.కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం 27వ రోజు కార్యక్రమంగా శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలకు ఘనంగా ప్రారంభం పలికారు. ఈ ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని భక్తులతో కలిసి దీపాలు వెలిగించారు. కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ సామూహిక దీపోత్సవం ప్రతి రోజూ సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుందని ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుహాసినీలకు ఆలయ అర్చకుల,ఆలయ ఉద్యోగులు చేతుల మీదుగా వాయనం,పసుపు,కుంకుమ, అక్షింతలు,గాజులు, స్వామివారి చిత్రపటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎల్. రమాదేవి, ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, ఏఈఓలు బ్రహ్మన్నగారి శ్రీనివాస్, అశోక్ కుమార్, ఆలయ ఉద్యోగులు,వేద పండితులు పాల్గొన్నారు.

## శ్రీరాములపల్లిలో విషాదం...

### ఏడు నెలల గర్భిణీ ఆత్మహత్య

### వరకట్న వేధింపులే కారణం అంటున్న కుటుంబ సభ్యులు

**ఇల్లందకుంట,నవంబర్17 ( ప్రజాజ్యోతి ):**



అదనపు కట్నం వేధింపులు భరించలేక ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఇల్లందకుంట మండలంలో చోటు చేసుకుంది. ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్, స్థానికుల వివరాల ప్రకారం.. శ్రీరాములపల్లి కి చెందిన ఏడు నెలల గర్భిణీ మంత్రి మౌనిక అత్తారింటి అదనపు కట్నం వేధింపులు భరించలేక ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకున్నట్లు తెలిపారు. గత డిసెంబర్ లో భూపాలపల్లి జిల్లా గణపురం మండలం బుద్దారం కి చెందిన ప్రశాంత్ తో మౌనిక కి వివాహం జరిగింది.. వివాహ సమయంలో కట్నం కోసం 2 గుంటల ఇంటి భూమిని రూ. 8లక్షల రూపాయలు,రెండు తులాల నర బంగారం, ఇతర గృహ వస్తువులు అందజేశారు. భర్త మల్లబోయినా ప్రశాంత్ ఆమె అత్తమామలు మల్లెబోయిన నరసమ్మ - సంపత్ లు మోటార్ సైకిల్ పేరుతో అదనపు కట్నం కోసం శారీరకంగా, మానసికంగా వేధించాడని, భరించలేని వేధింపుల కారణంగా ఉరి వేసుకుని సోమవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య కి పాల్పడినదని మృతురాలి తల్లి మంత్రి ఉమ ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రాంభించారు.

## ఇండ్ల. స్థలం .కోసం. భూమిని చదును చేసిన. మాష్ట కులస్తులు

**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్ 17 (ప్రజాజ్యోతి)**



కాల్వ శ్రీరాంపూర్ .మండల కేంద్రంలో గల మాష్ట. కులస్తులు. ఇండ్ల నిర్మాణం కొరకు. పాండవుల. గుట్ట. సమీపంలోని. రోడ్డు .పక్కన గల 5 52 .సర్వే నంబరు గల భూమిని .చదును చేశారు. ఈ భూమిని .మాకు ఇండ్ల స్థలాలకు .కేటాయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో. మాష్ట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు. దంతనపల్లి. స్వామి. జిల్లా అధ్యక్షుడు. దంతనపల్లి .ధర్మయ్య. మాష్ట సంఘం .కులస్తులు పాల్గొన్నారు.